
జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | మంగళవారం 26 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 113 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
విక్రమ సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# మరోసారి పెట్రోవాత

- పది రోజుల్లో నాలుగుసార్లు బాదుడు
- లీటర్ పెట్రోల్‌పై రూ.8.23, డీజిల్‌పై రూ.8.12 మోత
- మరోసారి ధరలు పెరుగుతాయన్న సంకేతాలు
- పెట్రో ధరల పెంపుతో సామాన్యులు,రైతుల విలవిల

**బోధన్, మే 25:**
కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరల మోత మోగిస్తున్నది. అంతర్జాతీయ అంశాల పేరిట సామాన్యులకు వాత పెడుతున్నది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయినప్పటి నుంచి పెట్రో ధరలను పెంచేసుకుంటూ పోతున్నది. తాజాగా సోమవారం మరోసారి రేట్లు పెంచేశారు. రాష్ట్రంలో సరాసరిన లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, లీటర్ డీజిల్‌పై రూ.రూ.2.86 చొప్పున బాదారు. కేవలం పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రో ధరలు పెరగడంతో సామాన్యులు, రైతులు విలవిలలాడుతున్నారు. నాలుగు విడుతలుగా లీటర్‌పై దాదాపు రూ.8-9 వరకు భారం పెరిగింది. పెట్రో ధరల పెంపుపై సామాన్యుల నుంచి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతున్నప్పటికీ, కేంద్రం వెనక్కి తగ్గటం మాటలా ఉంచి మరింతగా పెంచడం గమనార్హం. పెట్రో ధరలను విపరీతంగా పెంచడంతో అన్ని రంగాలూ సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఏర్పడింది. ముఖ్యంగా పంటల సాగులో రైతులు డీజిల్‌ను ఆధునిక వ్యవసాయ పరికరాల్లోనూ, ట్రాక్టర్లలోనూ వినియోగిస్తుంటారు. ఇప్పటికే పంటలకు సరైన ధరలు రాక ఇబ్బంది పడుతున్న అన్నదాతల పాలిట ఈ ధరల పెంపు శాపంగా మారనుంది. రవాణా రం గంపై పెట్రో ధరల పెంపు ప్రభావం గణనీయంగా ఉంటుంది. నిత్యావసర సరుకుల ధరలు, ముఖ్యంగా కూరగాయల ధరలు గత వారం రోజులుగా పెరిగాయి. నాలుగోసారి పెట్రో ధరలను పెంచటంతో వీటి ధరలు మరింతగా పెరుగుతాయని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ బహిరంగ సభ జరిగిన రెండు రోజులకే ఈ నెల 15న మొదటిసారిగా పెట్రో ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. జిల్లాలో వాహనదారులపై లీటర్ పెట్రోల్ ధర రూ.3.39 పైసలు, లీటర్ డీజిల్ ధర రూ.3.27 చొప్పున పెరిగింది. ధరల పెంపుపై ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను కేంద్ర సర్కార్ బేఖాతర్ చేస్తూ మరో నాలుగు రోజులకు, అంటే మే 19న లీటర్‌పై మరో 90 పైసల నుంచి రూపాయి దాకా పెంచింది. తిరిగి రెండు రోజుల క్రితం లీటర్‌కు మరో రూపాయి చొప్పున మూడోసారి బాదేసింది. తాజాగా సోమవారం నాలుగో సారి పెట్రో ధరలను భారీగా పెంచింది. ఉదయం 6 గంటల నుంచే ఈ ధరలు అమల్లోకి రావడంతో సామాన్యులు నోరెళ్లబెట్టారు. నాలుగోసారి దాదాపు రూ.3 దాకా వడ్డించారు. దీంతో జిల్లాలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 117.05, లీటర్ డీజిల్ ధర రూ.105,21గా ఉన్నది. మొత్తంగా జిల్లా ప్రజానీకం మీద పది రోజుల వ్యవధిలో లీటర్ పెట్రోల్‌పై రూ. 8.23, డీజిల్‌పై రూ.8.12 చొప్పున భారం పడింది. మరోసారి పెట్రోల్ ధరలు పెరుగుతాయన్న సంకేతాలు వస్తుండటంతో వాహనదారులు, రైతులు భయపడుతున్నారు.

## మాజీ మంత్రి సంతోష్ రెడ్డికి సతీ వియోగం
## బాధిత కుటుంబానికి వేముల పరామర్శ




**భీమ్‌గల్/మోర్తాడ్, మే 25:**
ఉమ్మడి రాష్ట్రంలో పలు కీలక శాఖలు నిర్వహించిన మాజీ మంత్రి, మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన శనిగరం సంతోష్ రెడ్డి సతీమణి విజయ (75) సోమవారం మరణించారు. కొంతకాలంగా ఆమె కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని వారి నివాసంలో మృతి చెందారు. వారికి కుమారుడు వాసుబాబు, కూతురు మాధవి ఉన్నారు. హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

**సంతోష్‌రెడ్డికి మాజీ మంత్రి వేముల పరామర్శ**
హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న వారి నివాసంలో సంతోష్‌రెడ్డి సతీమణి విజయ పార్థివ దేహానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం నివాళులర్పించారు. అనంతరం సంతోష్‌రెడ్డిని పరామర్శించి, ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వేముల వెంట రాజారాం యాదవ్ ఉన్నారు.

## ఆమ్‌చూర్ ధర హాంఫట్..

- దోచేసుకుంటోన్న మధ్యవర్తులు
- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం
- నాణ్యత పేరు చెప్పి కర్షకులకు ఇబ్బందులు
- ప్రతి ఏటా ఇదే తీరులో జరుగుతోన్న మోసం
- క్వింటాకు రూ.20వేలలోపే పలుకుతోన్న ధర
- గిట్టుబాటు లేక విలవిల్లాడుతోన్న ఆమ్‌చూర్ రైతు



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీఓ రాము ఏపిఎం తులసిరామ్

ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రాజశేఖర్ పటేల్



**జుక్కల్ మే 25 (ప్రజా జ్యోతి)** జుక్కల్ మండలంలోని లాడేగావ్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను గ్రామ సర్పంచ్ రాజశేఖర్ పటేల్ ఎంపిఓ రాము గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీయడం కోసం ఆ ప్రాంతానికి వెళ్లిన ఆయన అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మండుతున్న ఎండల్లో కూడా ఉపాధి పనులకు హాజరవుతున్న కూలీల పరిస్థితిని అడిగి తెలుసుకున్న సర్పంచ్ పనుల అమలుతీరు హాజరు నమోదు వేతనాల చెల్లింపులు కూలీలకు తాగునీటి సౌకర్యాలు పని స్థలంలో కల్పిస్తున్న మౌలిక వసతుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజశేఖర పటేల్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనోపాధికి ఎంతో అండగా నిలుస్తుంది అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉపాధి కూలీలు ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నీటిని ఎక్కువగా తాగాలని సూచించారు. సర్పంచ్ స్వయంగా వచ్చి ఉపాధి హామీ కూలీల సమస్యలను బాగోగులను అడిగి తెలుసుకోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దీనితోపాటు వారు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ కూడా పనుల వివరాలను కూలీలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జుక్కల్ ఎంపీఓ రాము, ఏపిఎం తులసిరామ్, గ్రామ సర్పంచ్ రాజశేఖర్ పటేల్, ఫీల్డ్ అసిస్టెంట్ కొండయ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా యువతి మృతి

ఎస్సై పి. రాజశేఖర్





**రామారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల పరిధిలోని గ్రామ శివారులో భీరప్ప పండుగ అనంతరం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో యువతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే, రామారెడ్డి గ్రామానికి చెందిన రెడ్డి భూషణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 24 న భీరప్ప పండుగ ముగిసిన అనంతరం ట్రాక్టర్ నెం. ఏపీ 02 బిహెచ్ 8697 మరియు ట్రాలీ నెం. ఏపీ 25 ఎక్స్ 8428 గల ట్రాక్టర్లు తో ఇంటికి తిరుగు ప్రయాణంలో భూషణం కు సంబంధించిన బంధువు దింతల నర్సింలు ట్రాక్టర్ నడుపుతూ రామారెడ్డి వైపు వస్తుండగా, పటేల్ చెరువు సమీపంలో అదుపుతప్పి వేగంగా నడపడంతో ట్రాక్టర్ పొలంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ముందు భాగంలో కూర్చున్న ఫిర్యాదుదారుడి పెద్ద కుమార్తె శ్రావ్య (19) తీవ్రంగా గాయపడగా, తలకు తీవ్ర రక్తస్రావం అయింది. ట్రాలీలో ప్రయాణిస్తున్న ఇతరులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డికి తరలించగా, శ్రావ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం మేడ్చల్ మెడినోవా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 09:07 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్ఐ పి. రాజశేఖర్ తెలిపారు.

# జిల్లా మహిళా సాధికారిత కేంద్రం హెల్ప్‌లైన్, టోల్ ఫ్రీ నెంబర్ బోర్డు ఆవిష్కరణ




**కామారెడ్డి ప్రతినిధి మే 25. (ప్రజాజ్యోతి)** ఉమహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్, టోల్ ఫ్రీ నెంబర్ బోర్డును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల రక్షణ, సాధికారిత, సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలకు తక్షణ సహాయం అందించేందుకు హెల్ప్‌లైన్ సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఆర్డీఓ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా సాధికారిత కేంద్రం హెల్ప్‌లైన్, టోల్ ఫ్రీ నెంబర్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సులభంగా కనిపించే ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, అత్యవసర సహాయ సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎల్ బి ఎన్ వి గిరి, బి డబ్ల్యు ప్రమిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఏడు కార్లను ఢీకొట్టిన లారీ

చంద్రయాణ్ పల్లి వద్ద ప్రమాదం

క్షతగాత్రులను అంబులెన్సులో ఆసుపత్రికి తరలింపు




**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** గల్ఫ్ తరహాలో పెద్ద మొత్తంలో కార్లు ఢీకొన్న ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధి చంద్రయాణ్ పల్లి సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న ప్రమాద వివరాలు స్థానికుల తెలిపిన ప్రకారం. హైదరాబాద్ వైపు నుంచి నిజామాబాద్ వస్తున్న ఓ లారీ చంద్రయాణ్ పల్లి ప్రాంతంలో ఆగి ఉంది. వెనుక వరుసగా వస్తున్న కార్లు మెల్లిగా రావడంతో, వాటి వెనుక వేగంగా వస్తున్న పశువుల ఎరువుల లోడ్ తో వస్తున్న లారీ ముందున్న ఏడు కార్లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కార్లు ఒకదానికి ఒకటి ఢీకొని ఈడ్చుకు వెళ్లాయి. ఈ ఘటనలో పలు కార్లు ధ్వంసమయ్యాయి. ప్రమాదంతో పలు కార్లలో ఉన్నవారికి తీవ్ర గాయాలుకాగా అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై జరిగిన భీకర ప్రమాదం చూసిన ప్రయాణీకులు హడలెత్తిపోయారు. పెను ప్రమాదం తప్పినట్లయిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఇందల్వాయి ఎస్సై సందీప్ పేర్కొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు

**రుద్రూర్, మే25 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్ఠించనున్న అమ్మవారి విగ్రహ దాత అడప నవీన్‌కు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కట్ పిస్ సాయిలుమాట్లాడుతూ గతంలో రామాలయ పునర్నిర్మాణానికి కూడా అడప నవీన్ లక్ష రూపాయల విరాళం అందజేశారని గుర్తుచేశారు. గ్రామంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని కొనియాడారు. అలాగే పెద్దమ్మ తల్లి విగ్రహ దాతగా అడప నవీన్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన విగ్రహ ఏర్పాటుకు అందించిన విరాళం విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని వెల్లడించారు. గ్రామాభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు ఇదే విధంగా సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కమ్మర్‌పల్లి మండల సమాఖ్య ఏపీఎంకు వీఓఏల నిరవధిక సమ్మె నోటీసు

హాసకొత్తూర్ ఎక్స్ రోడ్ వద్ద టెంట్ వేసి నిరసన




**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )మే - 25** :?తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఓఏల (గ్రామ సంఘ సహాయకులు) దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కమ్మర్‌పల్లి మండల సమాఖ్య ఏపీఎం కిరణ్ కుమార్ కు సోమవారం వీఓఏల జేఏసీ ప్రతినిధులు నిరవధిక సమ్మె నోటీసును అందజేశారు. ఐకేపీ వీఓఏల జేఏసీ రాష్ట్ర కమిటీ ఏకాభిప్రాయం మేరకు ఈ నెల 18వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే వీఓఏలు హాసకొత్తూర్ ఎక్స్ రోడ్ వద్ద టెంట్ వేసుకుని సమ్మె చేపట్టారు. గతంలోనే సెర్ప్ సీఈఓ గారికి ఈ విషయమై ముందస్తు సమాచారం ఇచ్చామని, తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ నిరవధిక సమ్మెను, నిరసనలను కొనసాగిస్తామని వీఓఏల సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండలం లోని వివఓ పాల్గొన్నారు.

# మేడిపల్లిలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**గాంధారి, మే 25 (ప్రజాజ్యోతి)**ఉగాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పిట్ల రోజా-సుధాకర్ హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మహిళా సంఘ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు ఈ భవనం వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సి చందా, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ జంతి భాయ్, జవర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు అఫ్రీన్ అక్బర్, భరత్, పర్వీన్ కలీం, జగదేవి శివరాజుతో పాటు మహిళా సంఘ అధ్యక్షురాలు లింగవ్వ, సీఏ పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ విజయ, గ్రామ పెద్దలు రాంరెడ్డి, సాయగౌడ్, తిరుపతి, ఆటో బాబు, పోతన్న, మోహన్ సింగ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**గాంధారి మే 25(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారంలో భాగంగానే సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్లు, నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మన్నికైన రోడ్లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి లో వివో ఏల నిరదిక సమ్మె





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 25** ఇందల్వాయి మండల కేంద్రంలోని వివో ఇలా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివోఏలు నిరహాదిక సమ్మెకు దిగారు ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వివో ఏలకు కనీస వేతనం 26వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలని కోరారు. అర్హత కలిగిన డివోఏలకు సిసి లుగా గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వివో ఏళ్లకు 20 లక్షల సాధన ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని.. విధుల నిర్వాణ కోసం ట్యాబ్ నెట్వర్క్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 58 జీవోను సహకరించి తమ హక్కులను పరీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఈరోజు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి మేము నిరాధిక సమ్మెను కొనసాగించేటట్టు చూడాలని వారికి మెమొరండం ఇవ్వడమైనదిఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వివో ఏలు పాల్గొన్నారు

# ఐకెపి వివోఏ ల నిరవధిక సమ్మె

**రుద్రూర్, మే 25 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో ఐకెపి వివోఏలు సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు జరీనా బేగం మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని,పని భారం తగ్గించాలని,అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, 58 జీవో ను సవరించాలని, వివోఏలకు సాధారణఉఆరోగ్య బీమా సౌకర్యం 20లక్షల రూపాయల వరకు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో ఉపాధ్యక్షురాలు జిజియా భాయ్ , కార్యదర్శి జి.స్వరూప,సహాయ కార్యదర్శి నాగరాణి,కోశాధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపులు విద్యార్థుల సృజనాత్మకతకు దోహదం చేస్తాయిలి

శైలేందర్ ఎస్ హెచ్ ఓ బాల్కొండ




**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 25** బాల్కొండ పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహించిన 15 రోజుల వేసవి శిక్షణ శిబిరం నేటితో విజయవంతంగా ముగిశాయి. ఈ మే 11న ప్రారంభమైన ఈ శిబిరాలు మే 25వ తేదీతో ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాల్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శైలేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. క్రమ శిక్షణ,పట్టదలతో లక్ష్యాన్ని సాధించే దిశగా విద్యార్థులు ఎదగాలన్నారు., ఎండ తప్పి ఎండ తీవ్రత దృశ్య ఎండలో ఎవరు కూడా తిరగకూడదు అన్నారు, విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాలకుల దూరంగా ఉండాలన్నారు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లతా మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని నేర్చుకున్న విషయాలు నిత్యజీవితంలో పాటించారన్నారు. ఈ శిబిరం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత,నైతిక విలువలు, మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. యోగా, నృత్యం, సంగీతం, స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాస తరగతులు వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని
వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించిన ఈ శిబిరాల ద్వారా వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా
యోగ లో సల్లగరిగే అశోక్, నృత్యం సంగీతం లో సైబ జై కిషన్, కంప్యూటర్ లో బిజ్జ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష : పోలీస్ కమీషనర్ వెల్లడి

**ప్రజా జ్యోతి, మెండోరా మే 25** మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు జీవిత కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కేసు వివరాల్లోకి వెళితే, మెండోరా మండలంలోని బుసపూర్ గ్రామానికి చెందిన పిర్యాదిదారు సుద్ద లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు , తేది : 27-08-2021 తేదీన ఉదయం సుమారు 5 గంటల సమయంలో బుసపూర్ బస్టాండ్ సమీపంలోని హోటల్ వద్ద మృతుడు సుద్ద లింగన్న టీ తాగుతూ ఉండగా ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో నిందితుడు సోమనవీన్ గురడికాపు, బొర్రయ్య మోటార్ సైకిల్‌కు నిప్పు పెట్టగా , దీనిపై లింగన్న మరియు బొర్రయ్య ప్రశ్నించగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిందితుడు "చంపేస్తాను" అంటూ బెదిరించి అక్కడి నుండి వెళ్లి గొడ్డలి కొంకి తీసుకొచ్చి లింగన్నపై దాడి చేశాడు. దాడిలో లింగన్న తీవ్ర రక్తగాయాలకు గురికాగా , వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ లింగన్న మృతి చెందాడు. ఈ ఘటనపై మెండోరా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించగా ఎస్సీ / ఎస్టీ ప్రత్యేక కోర్టు రెండవ అడిషనల్ సెషన్ జడ్జ్ గౌరవనీయులు ఎస్. నారాయణ విచారణ అనంతరం నిందితుడు సోమ నవీన్ఏనవీన్ రెడ్డి గురడికాపుపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి జీవిత కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ దయాకర్ గౌడ్,మొదటి ఐ.ఓ కే. శ్రీధర్ రెడ్డి,మెండోరా ఎస్.ఐ రెండవ ఐ.ఓ వి. రఘు (అప్పటి ఎ.సి.పి ఆర్మూర్ ) , జె.సుహాసిని జాదవ్ ఎస్సై ప్రస్తుత మెండోరా పోలీస్ స్టేషన్,లైసెన్ ఆఫీసర్ టి. గోవిందు,కో డ్యూటీ ఆఫీసర్ ఎస్. రాజు కానిస్టేబుల్ 1825 , బి.సాగర్ కానిస్టేబుల్ 710 , బి. విక్రమ్ కానిస్టేబుల్ 379 లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, ఐపిఎస్.,లి అభినందించి ప్రశంసించడం జరిగింది.

# ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపర్చొద్దు

సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా



**గాంధారి, మే 25 (ప్రజాజ్యోతి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరామ్ నాయక్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోతిరామ్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చట్టం పేరును మార్చడమే కాకుండా పలు లోపభూయిష్ట నిబంధనలను అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై నెపం మోపడం సరికాదన్నారు. కేటాయించిన నిధులను ఇతర పనులకు మళ్లించకుండా కూలీలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, పనిముట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. పని సమయంలో ప్రమాదవశాత్తు గాయపడిన లేదా మృతిచెందిన కూలీల కుటుంబాలకు చట్టప్రకారం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే గ్రామీణ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రకాష్ నాయక్, స్వరాభి కిషన్‌రావు, గణేష్, శివరాం, బలిరాం తదితరులతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో అంచెలంచెలుగా ఎదిగిన యువ నాయకుడు

**కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఇస్రోజీవాడి గ్రామ యువ నేత లోకోటి సుదర్శన్ రావు**

**గ్రామాభివృద్ధి, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్**

**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్తున్న యువ నాయకుడు**



**కామారెడ్డి రూరల్, మే 25 (ప్రజా జ్యోతి** ప్రజాసేవ పట్ల అంకితభావం, పార్టీ పట్ల అపారమైన నిబద్ధత, గ్రామాభివృద్ధి పట్ల కర్తవ్యబోధ ఉంటే సాధారణ కార్యకర్త కూడా ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగగలడని నిరూపిస్తున్న యువ నాయకుడు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన లోకోటి సుదర్శన్ రావు. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విశ్వసించి రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన, నేడు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎదిగి గ్రామ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం సేవా తపనతో, కష్టపడే తత్వంతో, ప్రజలకు అండగా నిలిచే నాయకత్వంతో అంచెలంచెలుగా ఎదిగింది. మొదట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం సంపాదించారు. తరువాత మండల స్థాయి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రమించారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని వెళ్లే నాయకత్వం, పార్టీ కోసం నిరంతరం శ్రమించే తత్వం, యువతను ప్రోత్సహించే తీరు జిల్లా స్థాయి నాయకత్వాన్ని ఆకట్టుకున్నాయి. దీంతో ఆయనకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించింది. అయితే పదవి వచ్చిన తరువాత కూడా ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

లోకోటి సుదర్శన్ రావు గ్రామాభివృద్ధిని తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో పేద కుటుంబాలకు ఇళ్ల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో దాదాపు 40 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇళ్లు అందేలా అధికారులతో సమన్వయం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ నిర్వహించారు. దీంతో అనేక పేద కుటుంబాలు సొంతింటి కల నెరవేర్చుకున్నాయి.

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ఆయన విశేష కృషి చేశారు. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. వర్షాకాలంలో బురదమయంగా మారే గ్రామ వీధులు ఇప్పుడు సీసీ రోడ్లతో అభివృద్ధి చెందడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రాకపోకలు సౌకర్యవంతంగా మారడంతో ప్రజలు ఆయన సేవలను ప్రశంసిస్తున్నారు. రైతుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న లోకోటి సుదర్శన్ రావు గ్రామ రైతు వేదిక అభివృద్ధికి కూడా సహకరించారు. రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేయించి రైతులు నేరుగా వ్యవసాయ అధికారులతో మాట్లాడే అవకాశం కల్పించారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ఆధునిక సాగు విధానాలపై సమావేశాలు నిర్వహించడం, మార్కెట్ ధరల సమాచారం అందేలా చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించారు. అంతేకాకుండా గ్రామంలో దాదాపు 30 నుంచి 40 మంది పేద, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి వారికి అండగా నిలిచారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించే నాయకుడిగా ఆయన పేరు సంపాదించారు. మహిళా సంఘాల బలోపేతానికి కూడా ఆయన కృషి చేస్తున్నారు. మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, మహిళా సంఘాలకు సహకారం అందించడం, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో ముందుంటున్నారు. గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తూ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని ప్రోత్సహిస్తున్నారు.

యువతకు ప్రోత్సాహం అందించడంలో కూడా లోకోటి సుదర్శన్ రావు ముందంజలో ఉంటున్నారు. క్రీడా సామగ్రి పంపిణీ, యువతకు అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు సహాయం, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కల నాటకం, పండుగల నిర్వహణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలతో కలిసి పనిచేస్తున్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించడం, కార్యకర్తలకు అండగా నిలవడం, ప్రజలకు అందుబాటులో ఉండడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తుంటారు. యువతలో సేవా భావం పెంపొందిస్తూ రాజకీయాలు ప్రజల కోసం ఉండాలని సూచిస్తున్నారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ లోకోటి సుదర్శన్ రావు రాజకీయ నాయకుడిగా కాకుండా గ్రామ కుటుంబ సభ్యుడిలా అందరికీ అండగా ఉంటున్నారని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే స్పందించి సహాయం చేస్తున్నారని కొనియాడారు. గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆయనకు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యువ నాయకుల్లో లోకోటి సుదర్శన్ రావు ప్రత్యేక వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ పార్టీకి బలమైన నాయకుడిగా ఎదుగుతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత సేవ చేస్తానని, ఇస్రోజీవాడి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లోకోటి సుదర్శన్ రావు వంటి యువ నాయకులు రాజకీయాల్లో ఉండటం సమాజానికి ఎంతో అవసరమని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లును సందర్శించిన ఆరేపల్లి రైతులు

**నీలగిరి, సరుగు సాగుతో మూడేళ్లలోనే అధిక ఆదాయం సాధ్యమని సూచన**



**కామారెడ్డి రూరల్ మే 25 ప్రజా జ్యోతి** ఐరాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఉన్న ప్రముఖ పేపర్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుకు అనుబంధంగా నిర్వహిస్తున్న నర్సరీలో పెంచుతున్న నీలగిరి, సరుగు మొక్కలను పరిశీలించి వాటి సాగు విధానం, సంరక్షణ పద్ధతులు, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు.

రైతులకు నర్సరీ సిబ్బంది మొక్కల పెంపకం, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం, కోత అనంతరం కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పేపర్ పరిశ్రమలకు అవసరమైన నీలగిరి, సరుగు చెట్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ జోనల్ ఇంచార్జ్ శాస్త్రి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయంగా నీలగిరి, సరుగు చెట్ల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ చెట్లను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో మూడేళ్లలోనే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. భూమికి అనుకూలంగా సాగు చేస్తే రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు. అలాగే పేపర్ మిల్లుల ద్వారా రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండటంతో పంట విక్రయాలపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. రైతులు కొత్త పంటల సాగుపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా వ్యవసాయంలో ఆర్థికంగా మరింత బలపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అంకం సిద్దయ్య, పెర్కా సిద్దయ్య, బిక్కజి వీరన్న, జంగం వంశీ ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. రైతులు నర్సరీలోని మొక్కలను పరిశీలించి పేపర్ మిల్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు.

# మహిళా వారోత్సవాలకు శ్రీకారం

గాంధారిలో ఘనంగా ఇందిర మహిళా శక్తి భవనానికి భూమి పూజ



**గాంధారి, మే 25 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలు సోమవారం గాంధారి మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, జీవనోపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమాలను మే 30 వరకు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామ మహిళా సంఘాల ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో నిర్మించనున్న "ఇందిర మహిళా శక్తి (ఐ ఎం ఎస్ )" భవనానికి భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో, ఏపీఎం ప్రసన్నకుమార్ సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ పెద్దపురి సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సితాయిపల్లి శ్రీనివాస్, వసుంధర తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామ సంఘాల అధ్యక్షులు భారతమ్మ, శారదమ్మ, కళావతితో పాటు వీఓఏలు లక్ష్మీదేవి, లక్ష్మీప్రియా, కవిత, లావణ్య, వనిత, ప్రియాంక, సవితలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సీసీ గౌరె రాములు, పొదుపు సంఘాల మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మే 26 న ఎం ఎం ఎస్ నిధులతో కొనుగోలు చేసిన ఆర్టీసీ బస్సుల ప్రారంభం,మే 27 న సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవం, మండల సమాఖ్య సమావేశాలు. మే 29 న లోన్ మేళాలు, జీవనోపాధి యూనిట్ల పంపిణీ,మే 30న ఉల్లాస్ కార్యక్రమం, అమ్మకు అక్షరమాల, మాక్ పార్లమెంట్ నిర్వహణ,మహిళా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

# పిఎం శ్రీ సమ్మర్ శిక్షణ శిబిరం ముగింపు

ఉల్లాస భారీతంగా సాగిన వేసవి శిక్షణ శిబిరం



**సదాశివనగర్, మే 25 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు పీఎం శ్రీ వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ముగిసిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి యూసుఫ్. హాజరయ్యారు.ప్రిన్సిపల్ రాజారెడ్డి మాట్లాడుతూ. ఈనెల 11 నుంచి 25 వరకు పిఎం శ్రీ 15 రోజులపాటు విద్యార్థులకు సమ్మర్ శిక్షణ శిబిరం అందించడం జరిగింది అన్నారు ఈ శిక్షణ శిబిరం వల్ల విద్యార్థులు తమ వేసవి సమయాన్ని వృధా చేయకుండా వినియోగించుకుని వివిధ అంశాల్లో నైపుణ్యాన్ని సంపాదించుకున్నారు అలాగే దీనివల్ల విద్యార్థులు సెల్ ఫోన్ వేకిల్ డ్రైవింగ్ వాటికి దూరంగా ఉండటానికి ఎంతో తోడ్పడిందని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ శిక్షణకు రాకముందు చేస్, క్యారం వాలీబాల్, కంప్యూటర్ లో క్రీడాలు ఎలా ఆడతారని తెలవదని శిక్షణ కు వచ్చిన తర్వాత మెలకువలు చాలా నేర్చుకున్నాము ఈ మెలకువలు అందించిన శిక్షకులు మహేష్. నాగలక్ష్మి. సులువైన విధంగా అందించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ అధికారి. యూసుఫ్. మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ఎంతగానో విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడింది శిక్షణకు హాజరైన విద్యార్థులు స్వయంగా మెలుకువలు నేర్చుకున్నామని చెప్పడం నాకు చాలా గర్వంగా ఉంది తెలంగాణ ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడిందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న మెలకువలు ఇంటి వద్ద కూడా వీలైనంతగా కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వకులు మహేష్. నాగలక్ష్మి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కీర్తన. మరియు వడ్ల రాజేందర్. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై భార్గవ్ గౌడ్




**నాగిరెడ్డిపేట్,మే25(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరు సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగిరెడ్డిపేట్ ఎస్ఐ భార్గవ్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా,బస్టాండ్ ఆవరణలో పోలిస్ కళాబృందంచే పాటల రూపంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపి చెప్పవద్దన్నారు. బ్యాంకు వారు నేరుగా ఎప్పుడూ ఫోన్ చేయరని ఈవిషయం ను ప్రతి ఒక్కరు గమనించగలరని సూచించారు. ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా ఫోన్ కాల్స్ వస్తే పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని,లేదా సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 సంప్రదించాలని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని,మహిళలకు రక్షణగా షి టీమ్ ఉందనిసూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,వేసవి కాలంలో దొంగతనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని పేర్కొన్నారు. చిన్న పిల్లలు సెలవుల సందర్భంగా ఈతలకు పోయి ప్రమాదాల బారిన పడకుండా తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి,శేషరావు,పోలీస్ కానిస్టేబుల్ ప్రభాకర్,సాయిలు,ఎల్లారెడ్డి షీటీమ్ కానిస్టేబుల్ .శ్రీశైలం,సుప్రజా,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో 'డ్రంక్ అండ్ డ్రైవ్'పై పోలీసుల ఉక్కుపాదం:

**73 మందికి కోర్టు శిక్షలు, 10 మందికి జైలు శిక్షలు ఒ రూ.97,500 జరిమానా.**

**జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి మే 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మొత్తం 73 మందికి కోర్టు శిక్షలు విధించడం జరిగింది. పట్టుబడిన వారిని పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి మొత్తం రూ.97,500 జరిమానా విధించింది. అదేవిధంగా కోర్టు నలుగురికి ఒక రోజు జైలు శిక్ష, ఐదుగురుకి రెండు రోజుల జైలు శిక్ష మరియు ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణిక ఆనందం కోసం చేసే నిర్లక్ష్యం ఎన్నో కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెడుతుందని, వాహనదారులు మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం ఇలాగే కొనసాగుతాయని స్పష్టం చేశారు.








# జిల్లాలో 365 గ్రామ సంఘాల (ఐఎంఎస్) భవనాల భూమిపూజ, ప్రారంభోత్సవం



**కామారెడ్డి ప్రతినిధి మే 25. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ఈప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం గ్రామ సంఘాల (ఐ ఎం ఎస్) భవనాల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఏసిఎల్బి ఎన్వీ గిరి, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమిల, జిల్లా సమాఖ్య కోశాధికారి లక్ష్మి, కార్యదర్శి రాజమణి , మహిళా సమైక్య సబ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ సంఘాల (ఐఎంఎస్) భవనాలు మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతం దిశగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 715 గ్రామ సంఘాలు (వివోలు) పనిచేస్తుండగా, మహిళా స్వయం సహాయక సంఘాలు 16,998, దివ్యాంగుల సంఘాలు 468, వృద్ధుల సంఘాలు 255, కిశోర బాలికల సంఘాలు 305 ఉన్నాయని తెలిపారు. మొత్తం 17,721 స్వయం సహాయక సంఘాలలో 1,80,951 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం గ్రామ సంఘ భవనాలు, ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో 365 గ్రామ సంఘ భవనాలు, 24 ఆహార ధాన్య నిల్వ గోదాములు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుకు మొత్తం రూ.43.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ 2024 మార్చి 27న ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతోందన్నారు. రూ.3 లక్షల పెట్టుబడితో ప్రారంభించిన ఈ క్యాంటీన్‌లో 6 మంది మహిళలకు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రతి నెల రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు లాభాలు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందన్నారు. మొత్తం 1,77,954 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు గాను 1,70,403 చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్హెచ్జి సభ్యులు కాని 30,075 మందికి కూడా చీరలు అందించామని పేర్కొన్నారు. మొత్తం 2,00,478 చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మహిళలకు చిలక పచ్చ రంగు చీరలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఎస్హెచ్జి సభ్యులలో 1,47,959 మంది వివరాలు నమోదు చేయగా, ఎస్‌హెచ్‌జి ఇతర సభ్యులలో 30,075 మంది వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. భవన ప్లాస్టరింగ్ పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం పిఓపి, టైల్స్ తదితర పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి అవకాశాల పెంపు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.

## రోహిణి కార్తిలో రోళ్ళు పగిలే కాలం

రోహిణి కార్తి ప్రారంభం

**రామారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)**ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోని ఈ యొక్క రోహిణి కార్తితో కార్తులు ప్రారంభమవుతాయి. అనే నానుడి పురాతన కాలం నుండి వస్తున్న పదం. వాస్తవానికి ఈ యొక్క రుతుపవనం నుంచి వర్షాకాలం యొక్క సూచనలను గుర్తుపెట్టుకోవడానికి కార్తులను గుర్తించారు. ఈ యొక్క కార్తీ రోహిణి కార్తె వచ్చేసింది. ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభం అయింది. రోహిణి కార్తె అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి ఉంటుంది. ఎండకాలంలో ఎండలు తొలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతోంది. దినదిన ప్రవర్త మానంగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు.దీంతో మనకు పగటి పూట చుక్కలు కనిపిస్తాయి. రాత్రంతా వేడిమితో కూడిన వాతావరణం ఏర్పడుతుంది. అదేవిధంగా కొన్ని రోజులు ఈదురుగాలులతో అనవసర వాతావరణం నెలకొని వర్షాలు కూడా పడే అవకాశాలు ఉంటాయి. ఈ యొక్క వర్షాలు కొంత ఉపశమనం కలిగించిన, రైతులకు మాత్రం పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. అదేవిధంగా మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి.ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడిగాలులు, ఎండ తీవ్రతలు, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతలు ఎక్కువగా ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్యా తగిన శ్రద్ధలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మట్టికుండ నీళు ్ళ త్రాగడం, మజ్జిగా, పండ్ల రసాలు, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, రాగిజావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉండి, కొంత ఉపశమనం లభిస్తుంది.



**కొన్ని రకాల పదార్థాలు తగ్గించడం మంచిది...!**

మసాలాకు సంబంధించిన వేపుళ్లు, పచ్చళ్ళు, ఎక్కువగా ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్ళ సౌకర్యం ఉన్న వారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్ని రకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి తెల్లని రంగు వంటివి. తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభించటంతోపాటు శారీరక తాపం తగ్గుతోంది. చిన్న పిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం.

ముఖ్యంగా సాటి జీవులైన పశు, పక్షాధులకు తాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగకపోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి. ఇలాంటి సంఘ సేవా కార్యక్రమాలు చేయడం మానవత్వం చాటుకున్న వాళ్ళమవుతాం. తదుపరి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. తోలకరిజల్లులతో కొంత ఉపశమనం, రైతులకు ఆనందం.

## మహిళా శక్తి భవనానికి భూమి పూజ

ఎంజిఎన్ఆర్ఎస్ నిధులతో రూ.10 లక్షల మంజూరు

ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి



**సదాశివనగర్, మే 25 (ప్రజాజ్యోతి)** కుప్రియల్ గ్రామంలో మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా నిర్మించనున్న మహిళా శక్తి భవనానికి సోమవారం సర్పంచ్ రాజమణి-సాయిలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా నిలిచే ఈ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ.10 లక్షలు మంజూరు కావడం గ్రామ మహిళల్లో ఆనందాన్ని నింపింది అన్నారు.గ్రామ మహిళా సంఘాల బలోపేతానికి, మహిళల స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుంది మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనం కేంద్రంగా మారుతుందని తెలిపారు.భవన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు సొంత భవనాలు లేనందున ఇన్ని రోజులు నానా ఇబ్బందులు పడ్డారు భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ఆడపడుచులు సొంత భవనాల్లోనే శిక్షణ శిబిరాలు సంఘ లావాదేవీలు నిర్వహించుకునే విధంగా భవనాన్ని మంజూరు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు, ఉప సర్పంచ్ గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు మండల సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన మహిళా సమైక్య సంఘానికి భూమి పూజ

సర్పంచ్ దోకి లచ్చయ్య



**రామారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణం కొరకు సోమవారం భూమి పూజ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య భూమి పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల సమైక్య అధ్యక్షురాలు ఏపీఎం పద్మావతి, సిసి రాజు, గ్రామ సెక్రెటరీ సత్యవతి, గ్రామ మహిళా సంఘం కార్యవర్గం,సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి



**మాచారెడ్డి మే 25.(ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సమైక్య భవన నిర్మాణ పనులను గ్రామపంచాయతీ నుంచి ముందు స్థలమును కేటాయించగా తదుపరి కొందరు ఈ యొక్క భవన నిర్మాణ కార్యక్రమం పనులను అడ్డుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకొని ఈ యొక్క మహిళా సమైక్య భవన నిర్మాణానికి కృషి చేస్తూ అనుమతులు ఇవ్వాలని మండల సమైక్య సభ్యులు సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో బిక్షపతికి వినతి పత్రం అందజేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**నాగిరెడ్డిపేట్,మే25(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మంజీరా వాగులో రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మాల్తుమ్మెద గ్రామశివారులో పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మాల్తుమ్మెద గ్రామానికి చెందినా దండు నారాయణ సోమవారం మంజీరా వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ తో ఇసుక తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మాల్తుమ్మెద గ్రామా సమీపంలో చర్చి వద్ద ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## నెలసారాన్ని పెంచే

**జీలుగు విత్తనాల పంపిణీ ప్రారంభం**

**50% సబ్సిడీతో పచ్చి రొట్టె విత్తనాలు**



**సదాశివనగర్, మే 25 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ నేల సారాన్ని పెంచేందుకు పచ్చి రొట్టె (జీలుగు) 50% తో అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగు 30 కేజీల బస్తా ధర (2452.50/-) జనుము 40 కేజీల బస్తా ధర (3110/-) పిఎసిఎస్ సదాశివనగర్ కు జనుము 57 బ్యాగ్స్ జీలుగా 233 బ్యాగ్స్ పిఎసిఎస్ పద్మాజీవాడి జనుము 57 బ్యాగ్స్ జీలుగా 267 బ్యాగ్స్ పిఎసిఎస్ ఎడ్లూర్ ఎల్లారెడ్డి జనుము 58 బ్యాగ్స్ జీలుగా 333 బ్యాగ్స్ అందుబాటులో కలవు. ఒక బస్తా 2.5 ఎకరాలకు సరిపోతుంది. నేటి నుండి ఉదయం 08 గంటలకు రైతులకి వివిధ సొసైటీల లో ఇవ్వబడతాయి. కావున కావాల్సిన రైతులు ఏఈఓ ల దగ్గర టోకెన్ తీసుకొని సొసైటీలో డబ్బులు చెల్లించి బ్యాగ్స్ కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. అన్నారు. పిఎసిఎస్ ఉత్తనూర్ కు స్టాక్ రావాల్సి ఉంది కావున రైతులు గమనించగలరు. వచ్చిన తర్వాత పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు.

# మహిళల సాధికారతకు గూడెం గ్రామంలో కొత్త అధ్యాయం



ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహిళా శక్తి భవనానికి భూమి పూజ గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ ఉప సర్పంచ్ కొండి అశోక్ 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశం నిర్వహణ

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో మహిళల ఆర్థిక, సామాజిక, స్వయం ఉపాధి అభివృద్ధికి దోహదపడే మహిళా శక్తి భవనం నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశాన్ని కూడా గ్రామంలో నిర్వహించారు. గ్రామ మహిళా సంఘాల బలోపేతం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పన, సంఘ కార్యకలాపాలకు శాశ్వత వేదిక ఏర్పాటు చేయడం లక్ష్యంగా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టడానికి, పొదుపు సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ మహిళా శక్తి భవనం నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే వారికి సరైన వేదికలు, అవకాశాలు అవసరమని అన్నారు. మహిళా సంఘాల ద్వారా గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

అలాగే మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళలు ఐక్యంగా పనిచేస్తే గ్రామ ప్రగతి వేగవంతమవుతుందని తెలిపారు. గ్రామంలోని మహిళలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ ఉప సర్పంచ్ కొండి అశోక్ ఏ పి ఎం శ్రీనివాస్ గ్రామ సంఘం అధ్యక్షురాలు ఈశ్వరి సి సి గంగారెడ్డి డి ఎం జి రాము గ్రామ సంఘాల మహిళలు సభ్యులు మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు కలిసి మహిళా శక్తి భవన నిర్మాణ స్థలంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మహిళా సంఘాల పురోగతి, గ్రామ పరిశుభ్రత, ఉపాధి హామీ పనులు, గ్రామ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామస్థుల సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ మహిళా సంఘ సభ్యులు, గ్రామ మహిళా అధ్యక్షులు, సీసీలు, వీవోఏలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు.

# మహిళల సాధికారతకు ఉగ్రవాయిలో మరో ముందడుగు

**రూ.10 లక్షల వ్యయంతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ**

**మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక వేదికగా మారనున్న సమాఖ్య భవనం**

**గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్**



**కామారెడ్డి, రూరల్ మే 25 (ప్రజా జ్యోతి):** గ్రామీణ మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మహిళా సంఘాల కార్యకలాపాలకు ప్రత్యేక వేదిక కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ నిర్మాణ పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.దగ్రామంలో శుభముహూర్తంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు గ్రామ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం ఏర్పాటు కావడం ద్వారా సమావేశాలు, శిక్షణ తరగతులు, అవగాహన కార్యక్రమాలు, పొదుపు కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు సంఘటిత శక్తిగా ఎదిగి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళా సమాఖ్య భవనం గ్రామ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా నిర్మించబడుతున్న ఈ భవనం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామ మహిళల చిరకాల కోరిక నెరవేరుతోందని ఆనందం వ్యక్తం చేశారు. మహిళల సమావేశాలు నిర్వహించేందుకు, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుం దని తెలిపారు. మహిళా సంఘ సభ్యులు కూడా ప్రభుత్వానికి, గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పలక వర్గం సభ్యులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు, వి.ఓ.ఏలు, సి.ఏలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాయి గ్రామంలో మహిళల అభివృద్ధికి ఈ మహిళా సమాఖ్య భవనం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఇస్రోజీవాడిలో మహిళా శక్తి భవనానికి భూమి పూజ

**మహిళల సాధికారతకు మరో ముందడుగు**

**గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్**

**ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**

**ఎంజిఎన్ఆర్ఎస్ నిధులతో రూ.10 లక్షల మంజూరు**



**కామారెడ్డి, రూరల్ మే 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా నిర్మించనున్న మహిళా శక్తి భవనానికి ఈరోజు ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా నిలిచే ఈ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఎస్) నిధుల ద్వారా రూ.10 లక్షలు మంజూరు కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

గ్రామ మహిళా సంఘాల బలోపేతానికి, మహిళల స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ నాయకులు పేర్కొన్నారు. మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ భవనం కేంద్రంగా మారుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన, గ్రామ సంఘం అధ్యక్షురాలు కవిత, శోభారాణి, శివకుమార్, భాగ్య లోకోటి రోహిణి భాయి తో పాటు గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే మల్లీ మనవ్, షేక్ అజిత్, లోకోటి మోహన్రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాదాని నవీన్ కుమార్, చిట్కూరి ప్రణీత్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా శక్తి భవనం ద్వారా గ్రామ మహిళలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల ఐక్యతతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం అనంతరం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ అభివృద్ధి, మహిళల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మహిళా సంఘ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# రైతులు లారీ డ్రైవర్లకు అదనంగా డబ్బులు చెల్లించవద్దు...

–జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్ రావు



**నాగిరెడ్డిపేట్,మే25(ప్రజాజ్యోతి):** లారీ డ్రైవర్లకు రైతులు అదనంగా ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కోనుగోలు కేంద్రాల్లో లారీల సమస్య ఉందని,లారీ డ్రైవర్లు ధాన్యం బస్తాకు 3 నుంచి 4 రూపాయలు వసులు చేస్తున్నారని,డబ్బులు ఇస్తేనే లారీలు కేంద్రాలకు వస్తున్నాయని రైతులు సమస్యను వివరించారు.లారీలు ఎక్కడికి పంపాలో అధికారులు నిర్ణయిస్తారని,డ్రైవర్లకు రైతులు డబ్బులను ఇవ్వడం అలవాటు చేశారని,నయాపైసా కూడా ఇవ్వద్దని రైతులకు సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 80 శాతం ధాన్యం కోనుగోలు చేశామని,జూన్ 5 తేదీ వరకు 100 శాతం ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు.జిల్లాలో సోమవారం వరకు 55 సొసైటీల ద్వారా 2 లక్షల 41 వేల 8మెట్రిక్ టన్నుల ధాన్యం,ఐకేపీ ద్వారా ఒక లక్ష 18 వేల 714 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేశామని ఆయన తెలిపారు.49 వేల 364 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించి 40వేల 23 మంది రైతుల ఖాతాలో 702 కోట్లు రూపాయలు జమచేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట ఎన్ఫోర్స్మెంట్ డీటీ సురేష్,జిల్లా సహకార సంఘ అధికారి రామ్మోహన్,మాల్తుమ్మెద సొసైటీ సీఈఓ సందీప్ కుమార్,రైతులు తదితరులు ఉన్నారు.ద

# ఏర్గట్ల అయ్యప్ప ఆలయంలో 13వ వార్షికోత్సశీ సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఏర్గట్ల,ప్రజా జ్యోతి,మే 25**: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో 13వ వార్షికోత్సవ పూజలు, వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రారంభోత్సవం నుండి నేటితో 13 సంవత్సరాలు పూర్తి కావడంతో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రాకేష్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాత చంద్రశేఖర్ గౌడ్–సంతోష, రాంపూర్ దంపతులకు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా మాల ధరించే మాలధారులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.వేడుకలు ఆద్యంతం కన్నుల పండుగగా నిర్వహించారు.

# బోధన ప్రజావాణిలో తొమ్మిది దరఖాస్తులు వచ్చాయి...




**ప్రజా జ్యోతి బోధన్ మే 25 :** బోధన్ పట్టణంలోని ఈరోజు ప్రజావాణి కార్యక్రమం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం చేపట్టిన డివిజనల్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పరిపాలన అధికారి పి.వెంకటేష్ అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారులతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. మొత్తం భూ సమస్యలు మొదలుకొని, నీటి పైప్ లైన్ సమస్య, రిటైర్డ్ ఉద్యోగి తాలూకు వేతనాల సమస్య, డబల్ బెడ్రూంలు సమస్య, విద్యాశాఖలో ఒక విద్యార్థి అడ్మిషన్ సమస్య, వయో వృద్ధుల పెన్షన్ సమస్య వరకు కలిపి, 9 దరఖాస్తులు నమోదు అయినట్లు పరిపాలన అధికారి వెంకటేష్ తెలిపారు.

# పీఎం శ్రీ తెలంగాణా ఆదర్శ పాఠశాల కళాశాలలో అట్టహాసంగా ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 25** సిరికొండలోని పీఎం శ్రీ తెలంగాణా ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిలో విభిన్న నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజేష్ రెడ్డి గారు


# ఇందల్వాయి పెద్ద చెరువును కబ్జాదారుల నుండి కాపాడాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి గ్రామస్తుల వినతి

**?ఇందల్వాయి, మే 25,( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని అతి ప్రధానమైనటువంటి ఇందల్వాయి గ్రామ పెద్ద చెరువు (సర్వే నంబర్ 2018) చుట్టూ ఉన్న కొందరు రైతులు చెరువును అన్యాక్రాంతం చేస్తూ, కబ్జాలకు పాల్పడుతున్నారని ఇందల్వాయి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారికి మరియు ఆర్. డి. ఓ రాజేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ?తగ్గిపోతున్న చెరువు విస్తీర్ణం – 10 గ్రామాలపై ప్రభావం ?ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఇందల్వాయి పెద్ద చెరువుపై దాదాపు 10 గ్రామాల ప్రజలు, రైతులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.

?చెరువు యొక్క పూర్తి విస్తీర్ణం 750 ఎకరాలు కాగా.. నిరంతరం జరుగుతున్న కబ్జాల కారణంగా ప్రస్తుతం అది కేవలం 419 ఎకరాలకు చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ?దీనివల్ల భవిష్యత్తులో తీవ్రమైన నీటి కొరత ఏర్పడి, ఆయా గ్రామాలకు నీరు అందని పరిస్థితి దాపురిస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**?గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు:**

?సర్వే నంబర్ 2018 పరిధిలోని పెద్ద చెరువును అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయాలి.



?కబ్జాదారుల బారి నుండి చెరువు భూములను తక్షణమే విముక్తి చేయాలి.?చెరువు చుట్టూ రక్షణగా ట్రంచు (ఖీవఅఎఱఅస్త్ర/ఁతీవఅఎష్ట్ర) ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా చూడాలి. ఈ ?కార్యక్రమంలో ?కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వారిలో సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వీడీసీ అధ్యక్షులు ఖాజాపురం మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, కల్వరాల రఘుపతి, మాజీ ఉప సర్పంచ్ లింగంపల్లి రాజేందర్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, కురట్పల్లి ఆనంద్, ఇట్టెడి భాస్కర్, పిప్పరి హనుమంతు, మొచ్చే గోపాల్,జితేందర్,నామాల గంగాధర్, ఎరుకల ప్రసాద్, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమ్‌చూర్ ధర హాంఫట్..

ఆమ్‌చూర్ రైతులకు గతేడాది లాగే ఈసారి కూడా కష్టాలు వెంటాడుతున్నాయి. అనుకున్న స్థాయిలో ధర లేక మామిడి పంటపై ఆధారపడి జీవిస్తోన్న అనేక కుటుంబాలు విలవిల్లాడుతున్నాయి. మధ్యవర్తుల దోపీడి వల్ల ఆమ్‌చూర్ రైతులకు నష్టాలు తప్పడం లేదు. రోజుకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు సుమారుగా 500 నుంచి 700 క్వింటాళ్లు ఆమ్‌చూర్ వస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా మహారాష్ట్ర నుంచి కూడా ఆమ్‌చూర్‌ను ఇక్కడికి తీసుకు వస్తున్నారు. క్వింటాకు రూ.35వేలు ధర పలికితే గిట్టుబాటు దక్కుతుంది. కానిప్పుడు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలం మూలంగా నష్టాలు తప్పడం లేదు. తూతూ మంత్రంగా 10 నుంచి 15 క్వింటాళ్ల వరకే మంచి ధరను కల్పిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పట్టికలో అద్భుతమైన ధరగా చిత్రీకరిస్తున్నారు. గరిష్ట ధర రూ.35వేలకు పైగానే చూపిస్తున్నారు. కానీ ఇదీ కొద్ది మందికే వర్తిస్తోంది. వందల క్వింటాళ్లలో 20 క్వింటాళ్లకే మంచి ధర కల్పించి మిగిలిన వారందరికీ బొటాబొటిన ధరను అందిస్తున్నారు. తద్వార వ్యాపారులు తెలివిని ప్రదర్శిస్తూ మాయాజాలం సృష్టిస్తున్నారు. రూ.20వేల నుంచి రూ.25వేలు వరకే ఎక్కువ మందికి గిట్టుబాటు దక్కుతుండగా కనిష్ట ధర రూ.9వేలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పేర్కొంటోంది.

**దోపిడీకి గురవుతోన్న ఆమ్‌చూర్ రైతులు**

గడిచిన 20 రోజులుగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు సుమారుగా 15వేల నుంచి 20వేల క్వింటాళ్లు ఆమ్‌చూర్ వచ్చింది. ఆమ్‌చూర్(మామిడి వరుగు పొడి)గా పేర్కొనే ఈ అరుదైన పంట క్రయ, విక్రయాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకైక మార్కెట్ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ నిలుస్తోంది. అనేక జిల్లాల నుంచి నిజామాబాద్‌కు ఆమ్‌చూర్‌ను అమ్ముకునేందుకు మామిడి రైతులు వేసవి కాలంలో వస్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారంతా ఇక్కడ అందుబాటులో ఉన్న ధరలకు ఆమ్‌చూర్‌ను అమ్ముకోవడం తప్పా వేరే ప్రత్యామ్నాయ మార్గమే లేదు. వాహనాలను అద్దెకు తీసుకుని దూర ప్రాంతాల నుంచి వచ్చి రోజుల తరబడి వేచి చూడటం ఆమ్‌చూర్ రైతులకు భారంగా మారుతోంది. ఆశించిన ధరను వ్యాపారులు ఇవ్వకపోవడంతో చేసేది లేక వేచి ఉండలేక ఎంతో కొంతకు బేరం ఆడుకుని ముట్టజెప్పాల్సి వస్తోంది. పోటీ వాతావరణం అన్నది లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. వ్యాపారుల్లో ఆమ్‌చూర్‌ను సేకరించే వారంతా కొద్ది మందే ఉన్నారు. వీరంతా సిండికేట్‌గా మారి రైతులను నష్టాలకు గురి చేస్తున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆమ్‌చూర్‌తో వెనక్కి వెళ్తే వాహన కిరాయి అదనపు భారంగా మోయాల్సి వస్తోంది. వ్యాపారులు కోట్ చేసే ధరలకే ఆమ్‌చూర్‌ను నోరెత్తకుండా అమ్ముకోవాల్సిన దుస్థితితో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

**నిఘా పెట్టని మార్కెటింగ్ శాఖ..**

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు మే మాసంలో మాత్రమే ఆమ్‌చూర్ వస్తుంది. రైతులు తెచ్చిన సరుకును కుప్పలుగా పోసి లాట్ నంబర్లను తీసుకుని కుప్పలపై పెడతారు. తద్వార వ్యాపారస్తులు కుప్పల వద్దకు వచ్చి సరకు నాణ్యతను పరిశీలించి ధరలకు అనుకుణంగా యూజర్ ఐడీని నోట్ చేసుకుని ధరలను సీక్రెట్‌గా ఆన్‌లైన్‌లో కోట్ చేస్తుంటారు. దళారులు, వ్యాపారస్తులు సిండికేట్ అవ్వడానికి అవకాశం లేకుండా ఏర్పాటు చేశారు. అయితే... నిజామాబాద్‌లో కొద్ది మంది మాత్రమే ఆమ్‌చూర్ వ్యాపారులు ఉండటం వల్ల సిండికేట్‌గా మారి తక్కువ ధరలను రైతులకు కేటాయిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సరైన నిఘా పెట్టడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, రంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట ప్రాంతాల నుంచి ఆమ్‌చూర్‌ను నిజామాబాద్ మార్కెట్‌కు తరలిస్తుంటారు. మంచి నాణ్యత గల ఆమ్‌చూర్‌కు రూ.25వేల నుంచి రూ.35వేలు ధర అందివ్వాల్సి ఉంది. నాణ్యతలేమి, రంగు మారిందనే సాగుతో ఆమ్‌చూర్‌ను క్వింటా రూ.9వేలకు పతనం అవుతోంది. నాణ్యత ఉన్నప్పటికీ ఏదో ఒక సాకుతో వ్యాపారులు తక్కువ ధరను ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత ఉన్న మామిడి వరుగుకు మంచి డిమాండ్ ఉంటుంది. అయినప్పటికీ రూ.25వేలు క్వింటా ధర దాటకపోవడం విడ్డూరంగా మారింది. తమ 3 నెలల కష్టాన్ని వ్యాపారులు నిమిషాల్లో వెల కట్టి నష్టపరుస్తున్నారని ఆందోళన చెందుతున్నారు.

# డివిజన్లు పెరిగిన తర్వాతే జీవీఎంసీ ఎన్నికలు

**విశాఖపట్టణం :** మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ పాలక వర్గం మార్చి 17తో పదవీ విరమణ చేసింది. దాంతో అంతా మాజీలు అయ్యారు. కొత్తగా ఎన్నికలు నిర్వహిసే మరోసారి కార్పోరేటర్ అనిపించుకోవాలని అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవి పోయి అపుడే రెండు నెలలు పై దాటింది. ఇలా మాజీ కార్పోరేటర్లు ఉంటే ఆశావహులు కూడా అనేక మంది రేసులోకి వస్తున్నారు. అందరి ఆలోచనలు ఎన్నికల మీదనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తుంది అన్న వార్తలతో అంతా వేచి చూస్తున్న నేపథ్యం ఉంది. అయితే జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయని తాజాగా వస్తున్న వార్తలు అయితే ఆశావహులలో ఆందోళన కలిగిస్తున్నాయి.ఎందుకు జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయి అంటే వార్డుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వల్లనే అని అంటున్నారు. జీవీఎంసీకి 98 వార్డులు ప్రస్తుతం ఉన్నాయి. అయితే ప్రతీ పదిహేను వేల మందికి ఒక డివిజన్ అన్న విధానం మేరకు కార్పోరేషన్ వర్డులు విభజించాలని ప్రభుత్వం సూచించిన నేపధ్యంలో జీవీఎంసీ అధికారులు కసరత్తు చేసి 120 దాకా వార్డులను పెంచారు. ఆ ముసాయిదాను ప్రభుత్వానికి పంపించారు కూడా. అయితే అలా కాదు వార్డులను ఏకంగా 150 దాకా పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోంది అని తెలుస్తోంది.అయితే మరో ముప్పై వార్డులు పెంచాలీ అంటే జీవీఎంసీకి పక్కన ఉన్న అరవై దాకా ఉన్న పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల వార్డుల సంఖ్య బాగా పెరుగుతుంది. పెందుర్తి, ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ అయితే ఉంది. వాటికి ఆయన పంచాయతీలలో కూడా సుముఖత ఉంది అని అంటున్నారు. పెద్ద కసరత్తు గానే : అయితే జీవీఎంసీలో ఈ వార్డుల విభజన అన్నది పెద్ద కసరత్తు గానే చూస్తున్నారు. ఇదంతా అయ్యేసరికి కనీసంగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందని అంటున్నారు. దాంతో సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జీవీఎంసీకి ఉండే చాన్స్ లేదని అంటున్నారు. ఇక వార్డుల సంఖ్య పెరిగితే కూటమిలోని మూడు పార్టీల ఆశావహులకు పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. అదే సమయంలో పరిశ్రమలు అభివృద్ధి అంతా రూరల్ సెక్టార్ వైపుగానే ఉంది. అందువల్ల అక్కడ పంచాయతీలను జీవీఎంసీలో చేర్చితే అర్బన్ లుక్ వస్తుందని అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని, అనుమతులకు కూడా సులువుగా ఉంటుందని భావిస్తున్నారు.ఇదిలా ఉంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా జీవీఎంసీ వార్డులను 150 దాకా పెంచాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి వినతి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ఎమ్మెల్యేలు కూడా దీని మీద కోరారని అంటున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా జీవీఎంసీ విస్తరణకు అంగీకరించారని చెబుతున్నారు. దాంతో జీవీఎంసీ వార్డులు బాగా పెరుగుతాయని చెబుతున్నారు. అదే కనుక జరిగితే మాత్రం ఎన్నికలు వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో రాష్ట్రంలో మిగిలిన కార్పోరేషన్లు మున్సిపాలిటీలతో పాటుగా జీవీఎంసీ ఎన్నికలు ఉండవన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రాజ్యసభ రేసు టీడీపీ నుంచి బరిలో ఐదుగురు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల చర్చ వేడెక్కుతోంది. మరో నెల రోజుల్లో రాష్ట్రానికి చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండటంతో అధికార కూటమిలో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణాలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ , జనసేన, భారతీయ జనతా పార్టీ మధ్య స్థానాల పంపకం ఎలా ఉండబోతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. అదే సమయంలో ఈ స్థానాల కోసం పలువురు నేతలు, వ్యాపారవేత్తలు, పార్టీకి సన్నిహితులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం నాలుగు స్థానాల్లో రెండు టీడీపీకి, ఒక్కో స్థానం జనసేన, బీజేపీకి కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీలో బీజేపీకి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోయినా, కేంద్రంలోని ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో ఒక రాజ్యసభ సీటు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే గతంలో విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఈసారి మూడు స్థానాలు టీడీపీకి, ఒకటి జనసేనకు ఇవ్వొచ్చనే ప్రచారం కూడా సాగుతోంది.బీజేపీ అధిష్ఠానం రాజ్యసభలో తమ బలం పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పరిస్థితిలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఉండటాన్ని ఆ పార్టీ అంగీకరిస్తుందా అన్నది సందేహంగా మారింది. ఒకవేళ బీజేపీకి స్థానం దక్కితే రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేరు ముందంజలో ఉందని అంటున్నారు. లేదంటే ఇతర రాష్ట్రాల నాయకత్వం సూచించిన అభ్యర్థికి అవకాశం వెళ్లే అవకాశమూ ఉందని ప్రచారం జరుగుతోంది.జనసేన విషయానికి వస్తే, ఆ పార్టీకి కేటాయించే అవకాశం ఉన్న ఒకే ఒక్క స్థానానికి గట్టి పోటీ నెలకొంది. వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఆయనకు అవకాశం లభిస్తే కొన్ని సామాజిక వర్గాల సమీకరణాలపై ప్రభావం పడొచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో టీడీపీలో ఆశలు పెట్టుకున్న కొందరు నేతలకు నిరాశ ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ కూడా సాగుతోంది.టీడీపీలో కూడా రాజ్యసభ టికెట్ కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లోకేశ్ కు సన్నిహితుడిగా పేరున్న కిలారు రాజేశ్ భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాజీ ఎంపీ గల్లా జయదేవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో చాలామంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో అందరికీ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు.ఇక ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన కూడా టీడీపీ అధిష్ఠానంలో ఉందని చెబుతున్నారు. వర్ల రామయ్య, అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. ప్రాంతీయ సమతూకం దృష్ట్యా రాయలసీమ

నాయకత్వానికి కూడా అవకాశం ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది. దీంతో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే రాజ్యసభ ఎన్నికలు అధికార కూటమిలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి.

# ముగిసిన వేసవి శిక్షణ తరగతులు...



**ప్రజా జ్యోతి .బోధన్ మే 25...**ఏబోధన్ డివిజన్ సాలూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ గత 15 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌కు సోమవారం ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్పంచ్ లావణ్య చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకున్న యోగాసనాలు, డ్రాయింగ్‌లు, డాన్స్ ప్రదర్శనలు చేసి తమ ప్రతిభను, ఉత్సాహాన్ని చాటుకున్నారు. పిల్లల ప్రదర్శనలు ఆకట్టుకోగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజూష, విజయ్ కుమార్, అబ్బయ్య, వేసవి శిక్షణ శిబిరం వాలంటీర్లు ప్రణీత్, భగత్, అను, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ గ్రామ ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్ పీ వి టీకాల పంపిణీలి



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 25** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరిగింది.15 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ చాలా అవసరమని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ వల్ల గర్భాశయ క్యాన్సర్లు రాకుండా కాపాడుతుందని చెప్పారు. భద్రత పరమైన పర్యవేక్షణ రికార్డు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, స్టాఫ్ నర్స్ బాలమణి, సి హెచ్ ఓ హరి కుమార్ పాల్గొన్నారు.

# విఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి




**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 25** విఓఏ లను సెర్పు ఉద్యోగులుగా గుర్తించి, హెచ్‌ఆర్ పాలసీ అమల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలో సోమవారము ఐకెపి వివో ఏ యూనియన్ అధ్యక్షురాలు మంజుల ఆధ్వర్యంలో ఐకేపీ ఏపిఎం గంగారాం కు సమ్మె నోటీసు అందజేసి, విఓఏలు సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. కనీస వేతనం 26000 చెల్లించాలని, అర్హులను సీసీలుగా నియమించాలని, ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని, ట్యాబు నెట్టు సౌకర్యం కల్పించాలని, జీవో 58 సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విఓఏ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల్కొండ మండల కేంద్రంలో ఐకెపి భవన నిర్మాణ శంకుస్థాపనలి



ప్రజా జ్యోతి, **బాల్కొండ మే 25**బాల్కొండ మండలం కేంద్రంలో ఐకెపి వివో భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సాయిబాబా గుడి వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్, ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్, వీడిసి సభ్యులు,వార్డ్ నెంబర్స్, గుట్ట పక్క రాజేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ.. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు బీజేపీ నేతలు రైతు ఘోస ? బీజేపీ భరోసా పేరుతో బస్సు యాత్రలు చేపట్టిందని దుయ్యబట్టారు. ఇది కేవలం ఒక రాజకీయ నాటకమని ఆయన కొట్టిపారేశారు. నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా రోజురోజుకు పెరిగిపోతున్న ఇంధన ధరలను తగ్గించి కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావంతో ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు భారీగా పెరిగి రైతులపై సాగు వ్యయం భారమైందని దీనిపై బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారుతెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి మాత్రమే అనుమతి ఇవ్వగా.. రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా సాగుతోందని స్పష్టం చేశారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం నిరాకరించినా రాష్ట్రం వెనకడుగు వేయలేదన్నారు.రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా సేకరిస్తున్నామని ఎక్కడా కొరత లేకుండా 21 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామని వివరించారు. ఇప్పటివరకు ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 8,749 కోట్ల కనీస మద్దతు ధరను జమ చేసిందని వివరించారు.ఎన్నికల సమయంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్లు ఇస్తామని చెప్పిన బీజేపీ.. ఆ హామీలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నల్ల చట్టాల పేరుతో దేశవ్యాప్తంగా రైతులను ఇబ్బంది పెట్టి 700 మంది ప్రాణాలు పోవడానికి కారణమైన బీజేపీకి ఇప్పుడు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. బడా పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ అన్నదాతలకు నయాపైసా రుణమాఫీ చేయకపోవడం కేంద్ర వివక్షకు నిదర్శనమన్నారు. మొక్కజొన్న రైతులకు క్వింటాకు కేవలం రూ. 10 మాత్రమే మద్దతు ధర పెంచి అవమానించినందుకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులపై లాఠీచార్జీలు చేయించిన ఉదంతాలను దేశం మర్చిపోలేదని ప్రతి గింజను కేంద్రమే కొనుగోలు చేసేలా రైతులు బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

# ఇదేనా ప్రజా పాలన హరీష్ ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య సేవలు కుప్పకూలాయని మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. తాండూరులో అంబులెన్స్ రాక రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై మహిళ ప్రసవించడం, భద్రాచలంలో వాహనం లేక మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పేదల కోసం తెచ్చిన 108 అంబులెన్స్, పరమపద వాహనాలను నిర్వీర్యం చేశారని మండిపడుతూ.. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే అత్యవసర సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ప్రజా పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తమైందని పేద ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాండూరు మరియు భద్రాచలం ప్రాంతాల్లో చోటుచేసుకున్న రెండు వేర్వేరు హృదయవిదారక సంఘటనలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ మేరకు ఆయన చేసిన ట్వీట్ చేశారు.'వికారాబాద్ జిల్లా తాండూరులో ఒక నిరుపేద గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో తల్లడిల్లుతూ అత్యవసర సహాయం కోసం 108 అంబులెన్స్ సేవలకు పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో విధిలేక ఆమె రైల్వే ప్లాట్‌ఫారమ్‌పైనే బిడ్డకు జన్మనివ్వాల్సి వచ్చింది. ఒక గర్భిణీకి కనీస వైద్య రవాణా సదుపాయం కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట' అని హరీష్ రావు దుయ్యబట్టారు. అలాగే భద్రాచలంలో జరిగిన మరో సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో వ్యక్తి మరణిస్తే మృతదేహాన్ని గౌరవప్రదంగా స్వగ్రామానికి తరలించేందుకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి యాజమాన్యం కనీసం ఒక ఉచిత అంబులెన్స్ కూడా సమకూర్చలేదన్నారు. దీనితో ఆ పేద కుటుంబ సభ్యులు తమ బంధువు శవాన్ని భుజాలపైనే మోసుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్‌లు లేవు.. చనిపోయాక కనీస మానవీయ గౌరవంతో తీసుకెళ్లడానికి వాహనాలు లేవని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు 108 అత్యవసర సేవల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మృతదేహాలను ఉచితంగా తరలించేందుకు పరమపద వాహన సేవలను ప్రవేశపెట్టామని హరీష్ రావు గుర్తుచేశారు. నాడు పేదల పాలిట రక్షణ కవచాలుగా ఉన్న ఈ ఉచిత సేవలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్వీర్యం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇవి కేవలం పరిపాలనాపరమైన సాధారణ లోపాలు మాత్రమే కావని.. అత్యవసర పరిస్థితులు, అనారోగ్యం, ప్రసవాలు, మరణాల సమయంలో పూర్తిగా ప్రభుత్వ వైద్యంపైనే ఆధారపడే నిరుపేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇవి నిలువెత్తు సాక్ష్యాలని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, తక్షణమే అత్యవసర ఆరోగ్య సేవలను పునరుద్ధరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో 108 అంబులెన్స్‌లు, శవవాహన సేవలు నిరంతరాయంగా, సక్రమంగా పనిచేసేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘోర పరిణామాలకు కారణమైన అధికారులను, వ్యవస్థలను జవాబుదారీలను చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు జీవితంలోనూ, అత్యవసర సమయాల్లోనూ, ఆఖరికి మరణంలోనూ కనీస మానవీయ గౌరవాన్ని పొందే హక్కు ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఆయన తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

# అర్హతలులేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు. నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. గౌరవ నిరంజన్ రెడ్డి పత్రికా సమావేశంలోని ముఖ్యాంశాలు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయింది. రైతులు తమ ఆగ్రహ జ్వాలలు ,నిరసన తెలిపారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసిపోయింది.యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూసారు.సి.ఎం. మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం అని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అమ్ముకోలేని దుస్థితి.కె.సి.ఆర్ హయాములో ప్రతి గింజా కొన్నాం.కె.సి.ఆర్ తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజా కొని రైతులను ఆదుకున్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ లోపం.5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం పండింది.లారీలు,ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ ఇచ్చారు.ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగింది.సివిల్ సప్లైస్ అధికారికి స్టీఫెన్ రవీంద్ర కి నా డిమాండ్ అర్హతలేని ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశం. పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారు విచారణ చేపట్టాలని డిమాండ్.మంత్రి,ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.జిల్లాలో 57మిల్లుల్లో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నారు. మిగతా మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదు.పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్ల కు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.మిల్లర్ల సంఘం అధ్యక్షులుపై కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.సోలీపూర్ కు సంబంధించిన మిల్లర్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం గండి అయిన ధాన్యం కేటాయింపు.ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ చేపట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్.కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుంది.45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చింది.రైతులను గాలికి వదిలేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది.అక్రమార్కులకు ప్రభుత్వం అండగా నిలిచింది.90శాతం పాడి ఆరు పెద్ద మిల్లులకు పోతుంది విచారణ చేయాలి.రైతులతో తరుగు,తాళ్లు తీసివేయడం ముమ్మాటికి ప్రశ్నిస్తాం.మిల్లర్లతో ప్రైవేటు సంభాషణలు చేయడంలో మంత్రి, ఏం.ఎల్. ఏల ఔచిత్యం ఏమిటి.ప్రశ్నించే గొంతుకలను పోలీసులను అడ్డం పెట్టుకొని ఆపలేరు.శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయింది నేటికి హంతకులను పట్టుకోలేదు.ఇది ముఖ్యమంత్రి వైఫల్యం. వెంటనే శ్రీధర్ రెడ్డి హంతకులను పట్టుకోవాలి. రైతుల అగచాట్లు,హరిగోసను గమనించిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్. పత్రికా సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి,పలుస.రమేష్ గౌడ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాణిక్యం,వనం.రాములు,జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,సయ్యద్. జెమిల్, బాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,

### "రైతు గోస – బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస – బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస – బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.అయితే బీజేపీ బృందం పర్యటిస్తుందనే సమాచారంతో నిన్న రాత్రికి రాత్రే ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడి రైతులను బెదిరించి, సంచులను నింపి, ఎట్లా పడితే అట్లా మిల్లర్ల వద్దకు తరలించింది. ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరపకుండానే, అధికారులు ధాన్యం కొనుగోలు చేసేశామంటూ అబద్ధాలు చెప్పడం దారుణం. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటలకే ట్రాక్టర్లలో గోనె సంచులు తీసుకొచ్చి రైతుల ధాన్యాన్ని నింపి మిల్లర్లకు తరలించామని రైతులే స్వయంగా మాకు చెబుతున్నారు. కేవలం బీజేపీ నాయకుల బృందం వస్తోందనే భయంతోనే.. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పేలా కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లుగా ఇక్కడ డ్రామాలు ఆడుతోంది.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యానికి మౌలిక వసతులు కల్పించి, వేగంగా కొనుగోళ్లు జరపాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

**రుద్రవరం :** మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మండలంలోనికోటకొండ గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందువలన రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని డాక్టర్ సహదేవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ ఏ ఆర్ ఎస్ మార్టేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ లో వర్షాలు తక్కువగా ఉండడం వలన వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ కాల పరిమితి బెట్టను తట్టుకోగల పంటలైన ఆపరాలు పప్పు దినుసులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు ముందుగా జీలుగా జనము లేదా పిల్ల పెసర పిఎండిఎస్ కిట్లను భూమిలో వేసి కలదున్ని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. వరిలో విచక్షణా రహితంగా ఎరువులు వాడకం తగ్గించి తగు మోతాదులో ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అదిక ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.అలాగే తెజెస్వర్ రావు శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ ధరలను సొంతంగా నిర్ణయించుకొని మంచి లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ మంజునాథ్ ఆర్ ఎ ఆర్ఎస్ నంద్యాల మాట్లాడుతూ వివిధ రకాల పంటలలో వచ్చే చీడపీడల యాజమాన్యం వాటి పైన నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. రైతులు తప్పనిసరిగా డ్రోన్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల బృందం సమన్వయ కర్త డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన వెంటనే మేలైన విత్తన ఎంపిక ముఖ్యమని విత్తనం మంచిదైతే పంట దిగుబడులు బాగుంటాయని రైతులకు తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయం ఇప్పటికీ జరుగుతున్న వ్యవసాయం గురించి వాటి తారతమ్యాలు పంట మార్పిడి వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందించడం జరిగినది. రైతులు మొక్కజొన్న బదులు సొయా చిక్కుడు ఆముదం వంటి పంటలను వేసుకోవాలని సూచించారు .జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడకుండా పసు పోషణ కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని రైతులకు తెలిపారు. విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమాదేవి గ్రామ పెద్దలు జంగిటి రాజు, వెంకటపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హోంగార్డు నాముండ్ల సుందరయ్యకు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు?

**కరీంనగర్ :** హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాముండ్ల సుందరయ్య పదవీ విరమణ సందర్భంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై,సుందరయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.?ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.నైట్ డ్యూటీ కోర్టు వాచ్ విధులు నిర్వహించిన సుందరయ్య , 16-3-1996 న విధుల్లో చేరి తన 30 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సుందరయ్య శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.?అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో సుందరయ్యకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.





## ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర..

**ధనుష్ ‘కర’ నుంచి సత్య ‘జెట్లీ’ వరకు భారీ లైనప్!**

సినిమా ప్రేమికులకు ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్లు, క్రైమ్ థ్రిల్లర్లు, హారర్ కథలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు ఇలా విభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మే 25 నుంచి మే 31 వరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లు మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ధనుష్ ‘కర’పై భారీ ఆసక్తి

ఈ వారం ప్రేక్షకుల దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్న చిత్రం కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించిన ‘కర’. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో మమితా బైజు కథానాయికగా నటించారు. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ అందుకున్నప్పటికీ ధనుష్ నటనకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం మే 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

‘లీడర్’తో వస్తున్న శరవణన్

ప్రముఖ వ్యాపారవేత్త, నటుడు లెజెండ్ శరవణన్ నటించిన ‘లీడర్’ కూడా ఈ వారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్, ఆండ్రియా, శ్యామ్, లాల్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం మే 29 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.

ఓటీటీలోకి వచ్చిన సత్య ‘జెట్లీ’

కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి ప్రధాన చిత్రం ‘జెట్లీ’ ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెన్నెల కిశోర్, అజయ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన ఈ సినిమా ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో కొత్త ప్రేక్షకులను ఆకర్షించేందుకు సిద్ధమైంది.

## స్టార్ హీరోతో ఆగిపోయిన మూవీ.. దెబ్బకు 9 సినిమాల నుంచి అవుట్..



సినీ రంగుల గ్లామర్ ప్రపంచంలో నటిగా ఓ గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభమేమి కాదు. ఎన్నో సవాళ్లు.. మరెన్నో అడ్డంకులు దాటుకుని వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అలాగే కెరీర్ మొదట్లోనే ఐరెన్ లెగ్ అనే ట్యాగ్ వచ్చిన హీరోయిన్స్ ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం తన తలరాతను మార్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె స్టార్ హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే తనదైన ముద్ర వేసింది. కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకుంది. అయితే కెరీర్ మొదట్లో ఒక స్టార్ హీరోతో సినిమా ఛాన్స్ వచ్చింది. కానీ అనుహ్యంగా ఆ మూవీ మధ్యలోనే ఆగిపోయింది. కట్ చేస్తే.. రాత్రికి రాత్రే ఆమెను 9 సినిమలా నుంచి తీసేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ విద్యా బాలన్. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. తన తొలి సినిమా రోజుల్లో తనను అపశకునం అని.. ఐరెన్ లెగ్ అని పిలిచారని.. అప్పట్లో ప్రతి రాత్రి తాను ఏడుస్తూ నిద్రపోయేదాన్ని అని చెప్పుకొచ్చారు. మలయాళీ స్టార్ హీరో మోహన్ లాల్ సరసన చక్రం అనే సినిమాలో తనకు ఛాన్స్ వచ్చిందని తెలిపింది. ఆ సినిమా కోసం దక్షిణాదిలో ఒక యాడ్ షూట్ జరుగుతున్నప్పుడు, తాను అక్కడికి వెళ్ళగా ఆ సినిమా కోసం ఆడిషన్ ఇవ్వమని తనను అడిగారని అన్నారు. హీరో మోహన్ లాల్ కావడంతో తాను వెంటనే ఒప్పుకున్నానని.. ఆడిషన్ అయిన వెంటనే దర్శకుడు తనను కలవాలనుకోవడంతో, తాను తన సోదరి, తల్లితో కలిసి అక్కడికి వెళ్ళానని విద్యా తెలిపింది. “నేను సినిమా మొదలుపెట్టాను, షూటింగ్ బాగా జరిగింది. 15 రోజుల తర్వాత వాళ్ళు నన్ను బొంబాయికి తిరిగి పంపించేశారు. మేము ఒక సీన్ చేశాము, వాళ్ళు షెడ్యూల్ పూర్తయిందని, మేము మొత్తం సినిమాను ఒకేసారి చిత్రీకరించాల్సి ఉందని చెప్పారు. మోహన్‌లాల్ సార్‌కు కొన్ని డేట్స్ సమస్యలు ఉన్నాయని, అందుకే మేము విరామం తీసుకుని వచ్చే నెలలో తిరిగి వస్తామని చెప్పారు. దర్శకుడికి, మోహన్‌లాల్‌కు సమస్యలు ఉండటంతో మేము చాలా రోజులు షూటింగ్ చేయలేదు. అందుకే ఇలాగే జరగాలేమో అని నేను అనుకున్నాను. అలా నేను సంతోషంగా బొంబాయికి తిరిగి వచ్చాను.” “నేను ఒక స్టార్‌ని అని మనసులో అనుకుంటూ ఉండేదాన్ని. కానీ మోహన్‌లాల్ నటించిన ‘చక్రం’ సినిమా ఆగిపోతుందని నాకు అస్సలు తెలియదు. అది ఆగిపోయిన తర్వాత, నాకు ఆఫర్ చేసిన ఆ 8, 9 సినిమాలన్నీ నేను కోల్పోయాను. ఆ నటుడు, దర్శకుడు కలిసి 8 హిట్లు ఇచ్చారని, ఇప్పుడు వాళ్ళు తమ 9వ సినిమా చేస్తున్నారని అనుకున్నారు. అందుకే, బహుశా ఇది ఈ అమ్మాయి శక్తి వల్లేమో, ఈమెకు ఏదో అపశకునం తగిలిందేమో అన్నారు. అది ఒక పిచ్చి సమయం. చాలా నిరాశ కలిగించిన కాలం. ఈమెకు కనీసం ఒక్క సినిమా అయినా కలిసి రావాలని మా తల్లిదండ్రులు ప్రార్థించడం మొదలుపెట్టారు. నేను ఎదుర్కొంటున్న తిరస్కరణను, నిరాశను వాళ్ళు చూడగలిగారు. ఏడుస్తూ పడుకునేదాన్ని, కానీ ఆశ మాత్రం కోల్పోలేదు.” అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.

## నమ్రతా శిరోద్కర్, సితారతో ప్రియాంకా చోప్రా.. ఇంతకీ ఎక్కడ కలిశారో తెలుసా..?



లబాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న వారణాసి సినిమాలో నటిస్తుందని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది. కాగా ప్రియాంకా చోప్రా నమ్రతా శిరోద్కర్, సితారతో కలిసి సందడి చేసింది. ఇంతకీ ఈ ముగ్గురూ కలిసింది ఎక్కడో తెలుసా..? సిటీలో ఉన్న వన్ ఆఫ్ ది హైఎండ్ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌లో. ఈ సందర్భంగా నమ్రతా, సితార, ప్రియాంకా చోప్రా కెమెరాకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ప్రియాంకా చోప్రా ఆ తర్వాత ఏఎంబీ సినిమాస్ మేనేజ్ మెంట్, స్టాఫ్‌తో కూడా ఫొటోలు దిగింది. ఏఎంబీ సినిమాస్‌లో సందడి చేసిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వారణాసి చిత్రంలో మందాకిని పాత్రలో కనిపించబోతుంది ప్రియాంకా చోప్రా. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నవారణాసిలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. వారణాసి మూవీ ఫస్ట్ పార్ట్ 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## ‘రాసి పెట్టుకోండి’.. పెద్దిపై రామ్ చరణ్ గూస్‌బంప్స్ స్పీచ్..!

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ.. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇ?ప్పటికే రిలీజైన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌ను కూడా విడుదల చేశారు. ఈ మూవ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో పెద్ది హీరో రామ్ చరణ్ ప్రమోషన్లతో ఫుల్ బిజీ అయిపోయారు. తాజాగా బెంగళూరులో జరిగిన ఈవెంట్‌కు చెర్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మూవీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డానని రామ్ చరణ్ అన్నారు. ఈ మూవీ కోసం దాదాపు రెండన్నరేళ్ల పాటు ప్రాణం పెట్టి చేశానని చెర్రీ పంచుకున్నారు. అందరం కూడా కలిసికట్టుగా ఈ మూవీ కోసం శ్రమించామని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. ఈ సినిమా నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్ అవుతుందని రామ్ చరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది.



## థియేటర్లలో నిరాశపరిచిన ‘జెట్ లీ’..

**ఇప్పుడు ఓటీటీలో అదృష్టం పరీక్షించుకోనున్న సత్య సినిమా**

ఈ ఏడాది టాలీవుడ్‌లో వేసవి సీజన్ ఆశించిన స్థాయిలో సందడి చేయలేకపోయింది. పెద్ద సినిమాలతో పాటు కొన్ని చిన్న చిత్రాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ, వాటిలో చాలా వరకు బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపించడంలో విఫలమయ్యాయి. మంచి అంచనాల మధ్య విడుదలైన కొన్ని చిత్రాలు కూడా ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేక నిరాశపరిచాయి. అలాంటి సినిమాల్లో ప్రముఖ కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి చిత్రం ‘జెట్ లీ’ కూడా ఒకటి.తెలుగు సినీ పరిశ్రమలో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య, హీరోగా ఎంట్రీ ఇస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచి మంచి ఆసక్తి నెలకొంది. అంతేకాకుండా సత్యకు కెరీర్‌లో కీలక బ్రేక్ ఇచ్చిన దర్శకుడు రితేష్ రానా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో అంచనాలు మరింత పెరిగాయి. కానీ విడుదల తర్వాత సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కథ, కథనం విషయంలో కొత్తదనం ఉంటుందని భావించిన ప్రేక్షకులకు సినిమా పూర్తి స్థాయిలో కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన వసూళ్లను రాబట్టలేకపోయింది. హీరోగా సత్య నటనకు ప్రశంసలు వచ్చినప్పటికీ, సినిమా మొత్తం పరంగా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం తన అదృష్టాన్ని ఓటీటీ వేదికపై పరీక్షించుకోడానికి సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. మొదట ఈ సినిమాను ఒకే భాషలో విడుదల చేస్తారని వార్తలు వచ్చినా, తాజాగా తెలుగు ప్రేక్షకులతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. థియేటర్లలో అంతగా ప్రభావం చూపించలేకపోయిన అనేక సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన ఉదాహరణలు గతంలో ఉన్నాయి. దీంతో ఇప్పుడు ‘జెట్ లీ’కి కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కొత్త జీవితం దొరుకుతుందా? ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంగీతాన్ని కాలభైరవ అందించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఇప్పుడు థియేటర్లలో మిస్సైన ప్రేక్షకులు ఓటీటీ ద్వారా ఈ సినిమాను ఎంతవరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967